


**ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్‌ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -162 శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## భవిష్యత్ కు అనుగుణంగా

# రైల్వే ప్రాజెక్టులు

**రైల్వే అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి**

- రైల్వే పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయండి
- కొత్త లైన్లకు అవసరమైన భూసేకరణకు సిద్ధం
- పర్యాక కేంద్రాలకు అనుగుణంగా రైల్వే లైన్లు
- శంషాబద్ అమరావతి మధ్య గ్రీన్ కారిడార్





హైదరాబాద్, **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** పెండింగ్‌లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అవసరమైన నిధులను సమకూర్చటంతో పాటు- భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల అలైన్మెంట్లు- ఉండాలని దూరాభారం తగ్గించి, అంచనా ఖర్చును కూడా తగ్గించుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రయాణికులకు వేగవంతమైన రవాణా సదుపాయాలు అందించటంతో పాటు- కొత్తగా వేసే రైలు మార్గాలన్నీ ఆయా ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ప్రధానంగా పర్యాటక కేంద్రాలు, పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. విదేశాల తరహాలో రైలు, రోడ్డు, పోర్ట్ కనెక్టివిటీ-ని అధునాతనంగా అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ రైల్వే ప్రాజెక్టులు, కొత్తగా ప్రతిపాదనలో ఉన్న ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి **మిగతా 2లో...**

## గొర్రెల స్కామ్ కేసులో

# ఈడి దూకుడు

- విచారణకు హాజరుకావాలని బాధితులకు నోటీసులు
- కోట్లు గోల్ మాల్ జరిగినట్లు గుర్తించిన ఇడి



హైదరాబాద్ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** గొర్రెల పంపిణీ కుంభకోణంలో దర్యాప్తును ఈడీ అధికారులు వేగవంతం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ అధికారులు నమోదు చేసిన కేసు ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ నెల 15న ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని గొర్రెల పంపిణీ కుంభకోణం బాధితులకు నోటీసులు జారీ చేసింది. మొయినుద్దీన్ అండ్ గ్యాంగ్ ఏపీకి చెందిన రైతుల నుంచి గొర్రెలు కొనుగోలు చేసి దాదాపు రూ.2కోట్లు- మేర మోసం చేసినట్టు- ఈడీ దృష్టికి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన నగదును ప్రభుత్వ అధికారుల సాయంతో బినామీలు, సొంత ఖాతాలకు మొయినుద్దీన్ బదిలీ చేసుకున్నట్టు- ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. గొర్రెల స్కాంలో మోసపోయా రంటూ ఇప్పటికే ఏపీకి చెందిన గొర్రెల కాపర్లు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. **మిగతా 2లో...**

## బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు

# నిర్దిష్ట గడవు

**కేసులో ముగిసిన విచారణ..**

**తీర్పు రిజర్వ్ చేసిన సుప్రీం**



న్యూఢిల్లీ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** పెండింగ్ బిల్లులపై గవర్నర్, రాష్ట్రపతి నిర్ణీత సమయం లోపు ఆమోదం తెలపాలంటూ జరిగిన విచారణపై సుప్రీంకోర్టు తన తీర్పును గురువారం రిజర్వ్ చేసింది. ఈ అంశంపై దాదాపు 10 రోజులపాటు- సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. అనంతరం ఈ కేసులో తుది తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు- ప్రకటించింది. రాష్ట్రపతి కానీ, గవర్నర్లు కానీ బిల్లులు ఆమోదించకుండా పెండింగ్‌లో పెడితే.. **మిగతా 2లో...**

## గ్రూప్-1పై సవాల్ చేయనున్న టిజి పిఎస్‌సి




## కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

ప్రతిష్ఠాత్మక 'గ్రీన్ లీడర్‌షిప్ అవార్డు 2025'కు ఎంపిక

- పర్యావరణ పరిరక్షణ కృషి చేశారంటూ పురస్కారం
- అమెరికాలోని న్యూయార్క్‌లో జరగనున్న అవార్డు ప్రదానోత్సవం
- ఈ నెల 24న 'ఎన్‌వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్'లో పురస్కార ప్రదానం




# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం...

## తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో అరెస్టులు

- రసాయన ఆయుధాల తయారీలో నిపుణులైన ఐదుగురు అరెస్ట్
- అరెస్టయిన వారిలో తెలంగాణ వ్యక్తి కూడా
- పాకిస్థాన్ నుంచి హ్యాండ్లర్ల ఆదేశాలు
- 'ఖిలాఫత్' మోడల్‌తో యువతను ఆకర్షిస్తున్న ముఠా



హైదరాబాద్ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** దేశంలో విధ్వంసం సృష్టించేందుకు ఐసిస్ ఉగ్రవాద సంస్థ పన్నిన భారీ కుట్రను భద్రతా బలగాలు భగ్నం చేశాయి. రసాయన ఆయుధాల తయారీలో నైపుణ్యం కలిగిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను అరెస్ట్ చేశాయి. **మిగతా 2లో...**

## రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

**అధికారులను అప్రమత్తం చేసిన సిఎం**

**సమన్వయంతో ముందుకు వెళ్లాలని రేవంత్ ఆదేశం**




## అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

- విధి నిర్వహణలో వారి సేవలు అమోఘం
- అడవుల రక్షణ కోసంఎందరో ప్రాణత్యాగం
- అటవీ అమరుల దినోత్సవంలో మంత్రి సురేఖ




## యూరియా కృత్రిమ కొరతకు

# కాంగ్రెస్ కారణం

- జాబ్ క్యాలెంటర్ ప్రకటించినా నియామకాలు నిల్
- మీడియాతో బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు



హైదరాబాద్ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ నాయకులు యూరియా కృత్రిమ కొరతను సృష్టించారని బిజెపి అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. **మిగతా 2లో...**

## సోనియాకి దిల్లీ కోర్టులో ఊరట

**ఓటర్ నమోదుపై దాఖలైన కేసు కొట్టివేత**

న్యూఢిలీ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీకి దిల్లీ కోర్టులో ఊరట లభించింది. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలంటూ దాఖలైన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది.

సోనియా గాంధీ భారత పౌరసత్వం పొందడానికి మూడేళ్ల ముందే 1980లో ఓటర్‌గా రిజిస్టర్ చేసుకున్నారని ఆరోపిస్తూ దిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆమె ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘించారని, ఆ వ్యవహారంలో ఆమెపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. **మిగతా 2లో...**



# భవిష్యత్ కు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులతో పాటు–, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమావేశానికి హాజరైన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్కుమార్ శ్రీవాస్తవను ముఖ్యమంత్రి స్వాగతించారు. కొత్త ప్రాజెక్టులపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. సీఎంతో పాటు– ఎంపీ కడియం కావ్య, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాసరాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, ఆర్థిక శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఈ సమావేశంలో పాల్గొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ– నుంచి అమరావతి మీదుగా బందరు పోర్టు వరకు గ్రీన్ ఫీల్డ్ హైవేతో పాటు– అనుసంధానంగా రైల్వే లైన్ ఏర్పాటు– చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీ ప్రకారం హైదరాబాద్ నుంచి అమరావతికి ర్యాపిడ్ రైల్ అండ్ రోడ్డు కనెక్టివిటీ ప్రాజెక్టును కేంద్రం అమలు చేయాల్సి ఉందన్నారు. కొత్తగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ– నుంచి అమరావతి మీదుగా బందర్ వరకు 12 లేన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే ఏర్పాటు– చేయాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశామని, అందుకు సంబంధించి 300 కిలోమీటర్ల అలైన్మెంట్ ప్రతిపాదనలను కూడా రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిందన్నారు. దానికి అనుగుణంగా రైల్వే లైన్ ఏర్పాటు– చేయాలని, రైల్వే విభాగం పరిశీలనలో ఉన్న అలైన్మెంట్తో పాటు– రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చేసిన అలైన్మెంట్లను పరిశీలించి భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని ముఖ్యమంత్రి సూచించారు. హైవే వెంట రైలుమార్గం ఉండాలని, హైవేకు ఇరువైపులా కిలోమీటర్న్నర దూరం వరకు ఇండస్ట్రియల్ కారిడార్ను విస్తరించాలనే ప్రతిపాదనలున్నాయని చెప్పారు. కొత్తగా అభివృద్ధి చేస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే ప్రతిపాదనలకు అనుగుణంగా హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగుళూరు హైస్పీడ్ రైలు ప్రాజెక్టుల సర్వే, అలైన్మెంట్ ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. హైదరాబాద్ చుట్టూ రీజనల్ రింగ్ రైల్ ఆవశ్యకతను ముఖ్యమంత్రి అధికారులకు వివరించారు. దాదాపు 362 కిలోమీటర్ల మేరకు రీజనల్ రింగ్ రోడ్డు వెంట రింగ్ రైలు ఏర్పాటు– చేయటంతో హైదరాబాద్ మహా నగరం భవిష్యత్తు స్వరూపం మారిపోతుందన్నారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. తెలంగాణ ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండేలా ఈ కనెక్టివిటీ– ఉండాలని సీఎం అభిప్రాయపడ్డారు. వికారాబాద్– కృష్ణా కొత్త రైల్వే లైన్ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. దీంతో పాటు– గద్వాల–డోర్నకల్ రైల్వే లైన్ పనుల డీపీఆర్ పూర్తి చేసి వేగంగా చేపట్టాలన్నారు. వరంగల్లోనూ రైల్వే లైన్లను అభివృద్ధి చేయాలని, భూపాలపల్లి నుంచి వరంగల్ కొత్త మార్గాన్ని పరిశీలించాలని సూచించారు. కాజీపేట జంక్షన్లో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్తో పాటు– వరంగల్ను అభివృద్ధి చేయాలని, అందుకు అనుగుణంగా రైల్వే ప్రాజెక్టులను చేపట్టాలని ముఖ్యమంత్రి రైల్వే అధికారులకు సూచించారు. శంషాబాద్ నుంచి చెన్నయ్ వరకు బుల్లెట్ ట్రైన్ కొత్త రైల్వే కనెక్టివిటీ– అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్ సెక్టార్ కోసం ప్రత్యేక రైల్వే లైన్ ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వీలైనంత తొందరగా ఈ ప్రాజెక్టును చేపట్టేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని రైల్వే అధికారులకు సీఎం సూచించారు. పెండింగ్లో ఉన్న రైలు ప్రాజెక్టులు, లైన్లను వేగవంతంగా పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# బిల్లుల ఆమోదంలో గవర్నర్, రాష్ట్రపతిలకు నిర్దిష్ట గడవు

(మొదటి పేజీ తరువాయి)

ఆటోమెటిక్గా మూడు నెలల తర్వాత అవి ఆమోదం పొందినట్లేనంటూ గతంలో సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇక ఈ తీర్పులోని అంశాలపై ఉన్నత న్యాయస్థానం రిఫరెన్స్ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కోరిన విషయం విదితమే. అయితే గతంలో తమిళనాడు కేసులో గవర్నర్లు నిరవధికంగా బిల్లులను పెండింగ్లో ఉంచే అధికారం లేదని.. నిర్దిష్ట సమయంలోగా చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం ఈ తీర్పు ప్రకారం.. కోర్టు నిజంగా అలాంటి –టైమ్ లైన్లు విధించే అధికారాన్ని కలిగి ఉందా?, గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలు న్యాయ సమీక్షకు లోబడి ఉంటాయా? అనే అంశాలపై విస్తృత చర్చ జరిగింది. వాదనల సందర్భంగా కేంద్రం తరఫు న్యాయవాది.. ఇలాంటి సమయ పరిమితులు విధించడం రాజ్యాంగ సమతుల్యతను దెబ్బ తీయవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎదుట వాదించారు. అలాగే తమిళనాడు, కేరళ, పంజాబ్ తదితర రాష్ట్రాలు మాత్రం ప్రజాస్వామ్య దేశంలో బాధ్యతగా గవర్నర్, రాష్ట్రపతి నిర్ణయాలకు సమయం అవసరమని స్పష్టం చేశాయి. అయితే ఈ తుది తీర్పులో మాత్రం సుప్రీంకోర్టు.. గవర్నర్, రాష్ట్రపతి అధికారాలపై క్లారిటీ– ఇవ్వడమే కాకుండా.. ఈ తరహా బిల్లులు నిలిపివేత పై భవిష్యత్తులో అనుసరించాల్సిన మార్గదర్శకాలపైనా స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రస్తుతం ఈ అంశం దేశంలో తీవ్ర చర్చనీయాంశమైంది. అలాంటి వేళ సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ అంశంపై ఎలాంటి తీర్పు వెలువరించనుందనే అంశంపై ఇండి కూటమిలోని భాగస్వామ్య పక్షాలు ఏలుబడిలోని రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ఉత్కంఠతతో ఎదురు చూస్తున్నాయనే చర్చ సాగుతోంది.

# అటవీ అధికారుల త్యాగం చిరస్మరణీయం

హైదరాబాద్ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన అటవీ శాఖ అధికారుల త్యాగం చిరస్మరణీయమని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. గురువారం నెహ్రూ జులాజికల్ పార్కులోఅటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, పిసిసిఎఫ్ సువర్ణ, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరిలతో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 11 వ తేదీన అటవీ అమర వీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని అన్నారు. ఇదే రోజు 1730 వ సంవత్సరంలో రాజస్థాన్ రాష్ట్రంలో బిష్ణోయి తెగకు చెందిన 360 మంది కేజ్రి చెట్లు– రక్షించుటకు తమ ప్రాణ త్యాగం చేసారని మంత్రి తెలిపారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విధినిర్వహణలో వన సంపద సంరక్షణ కొరకు జీవితములను త్యాగము చేసిన అటవీ సిబ్బంది సేవలను స్మరించుకుంటు–న్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో 1984వ సంవత్సరము నుండి ఇప్పటివరకు 22మంది అటవీ సిబ్బంది ధైర్య సాహసాలతో అంకిత భావంతో పనిచేసి అటవీ నేరములకు పాల్పడిన నేరస్తులను పట్టు–కొనుటలో, అటవీ సంపద పరిరక్షణలో తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించినారని ఈ సందర్భంగా వారి అమూల్యమైన సేవలను గుర్తు చేశారు. అదేవిదంగా అడవులు మరియు వన్య ప్రాణులను రక్షించటంలో నిబద్ధతతో పనిచేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ అధికారులు తమ శాయశక్తుల కృషి చేసి అటవీ రక్షణలో భాగంగా 2014 నుండి 2025 జూలై మాసం వరకు టేకు అలాగే మారు జాతి కలపకు సంబంధించిన నేరాలను అలాగే 10375 అటవీ భూ ఆక్రమణ కేసులను కూడా పెద్దసంఖ్యలో నమోదు చేయడం జరిగిందని అన్నారు. అలాగే 2025 సంవత్సరంలో రూ. 149.66 కోట్ల కలపకు గాను 96813 కేసులు నమోదు చేసి రూ.లు 51.50 కోట్ల జరిమానా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 18002 వాహనములను కూడా స్వాధీనపరచుకోవడం జరిగిందని అన్నారు. నేరస్తులు తెలియని కేసులు 29858 (÷ఖఉక్ష) నమోదు చేసి రూ. లు 67.13 కోట్ల విలువ కలిగిన టేకు మరియు మారు జాతి కలపను స్వాధీనపర్చుకొని జప్తు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అదేవిదంగా అమూల్యమైన అటవీ సంపదను పరిరక్షించడానికి ప్రజల భాగస్వామ్యముతో ఎన్నో పథకాలను మరియు చర్యలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. 174 బేస్ క్యాంపులు, 62 చెక్ పోస్టులను ఏర్పాటు–చేయడము జరిగినదని పేర్కొన్నారు.

అడవి సరిహద్దుల నిర్వహణకు పశువులు అడవిలో చొరబడకుండా నియంత్రించే కాలువలు నిర్మించడం, ??సాయుధ పోలీసు దళాలు కలప అక్రమ రవాణా అరికట్టడానికి తోడ్పాటును అందిస్తున్నాయని తెలిపారు. పి. డి. యాక్ట్ మేరకు టేకు అక్రమ రవాణాదారులను కూడా అరెస్టు చేయడం జరుగుతున్నదని, అటవీ శాఖ సిబ్బంది పోలీసు అధికారుల సాయముతో ఇపటివరకు (5) కేసులు నమోదు చేశామని అన్నారు. అటవీ శాఖ సిబ్బందిని మరింత బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నేరస్తులకు కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని గుర్తు చేశారు. అదేవిదంగా అటవీ సంరక్షణ బలోపేతానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కొత్తగా 2118 వాహనాలు, (2008 మోటారు సైకిళ్ళ, ఎఫ్.బి.ఓ నుండి డి.ఆర్.ఓ వరకు, (110) మహీంద్ర తార్ జీపులు అటవీ క్షేత్రాధికారులకు అందించామని స్పష్టం చేశారు. ప్రభుత్వం 2022 సంవత్సరంలో (1516) రిక్రూట్మెంట్ కొరకు అనుమతి ఇచ్చిందని, అందులో భాగంగా (1393) ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు (15) మంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు, (18) మంది ఏసిఎఫ్ ఇతర పోస్టులు రిక్రూట్మెంట్ ప్రక్రియలోఉన్నాయని పేర్కొన్నారు. అడవుల రక్షణ మరియు స్మగ్లింగ్ కార్యకలాపాలను అరికట్టడం కోసం అనేక సమగ్ర చర్యలు ప్రారంభించబడ్డాయని అలాగే వన్యప్రాణుల ఆవాసాలను మెరుగుపరచడానికి పలు కార్యక్రమాలు చేపట్ట ఉన్నట్లు– మంత్రి పేర్కొన్నారు.

అటవీ అమరవీరుల దినోత్సవం' సందర్భంగా అటవీ సంరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ, అటవీ ప్రాంతాల అభివృద్ధి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలుపుతూ మృతుల కుటు–ంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియపరచి అమరుల స్తూపం వద్ద ఈ సందర్భంగా అమూల్యమైన నివాళులు అర్పించారు. అంతకుముందు అమరుల స్తూపం వద్ద పోలీసుల గౌరవ వందనాన్ని ఉన్నతాధికారులతో కలిసి మంత్రి స్వీకరించారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డిజిపి డాక్టర్ జితేందర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ నదీమ్ అహ్మద్, పిసిసిఎఫ్ హెడ్ సువర్ణ, పిసిసిఎఫ్ వైల్డ్ లైఫ్ ఏలు సింగ్ మేరు, సి సి ఎఫ్ ప్రియాంక వర్గీస్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, వివిధ విభాగాల అధికారులు, అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల ఫారెస్ట్ అధికారులు, రిటైర్డ్ ఉద్యోగస్తులు, అమరుల కుటుంబాలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు

హైదరాబాద్ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు– రాష్ట్ర వ్యాప్తంగా వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నగరంలో పురాతన ఇళ్లలో ఉన్న వారిని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తూ.. చర్యల్లో భాగంగా.. పునరావాస కేంద్రాలకు తరలించాలని పేర్కొన్నారు. హైదరాబాద్లో హైడ్రా, జీహెచ్ఎంసీ, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక, ట్రాఫిక్, పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటూ.. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. వాగులపై ఉన్న లోతట్టు– కాజ్వేలు, కల్వర్టులపై నుంచి నీటి ప్రవాహాలపైన అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెరువులు, కుంటలకు గండిపడే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నగరంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా.. రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు– ప్రాంతాల్లోకి భారీగా వరద నీరు చేరడంతో చెరువులను తలిపిస్తున్నాయి. ఒక్కసారిగా కురిసిన వాన వరదలా మారడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. హయత్నగర్లో అత్యధికంగా 9 సెంటీ–మీటర్ల వర్షపాతం నమోదైంది. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిని వరద ముంచెత్తింది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ఆదేశాల మేరకు అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

# గొర్రెల స్కామ్ కేసులో ఈడి దూకుడు

(మొదటి పేజీ తరువాయి)

బాధితుల ఫిర్యాదు మేరకు ఈ నెల 15న విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు జారీ చేసింది. ఇప్పటికే ఈ కేసులో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతుండగా.. ఏసీబీ విచారణ ఆధారంగా ఈడీ కూడా దర్యాప్తులోకి దిగింది. ఏపీకి చెందిన గొర్రెల కాపరులకు బ్రోకర్లు రెండు కోట్ల రూపాయలు ఎగవేసినట్లు– గుర్తించింది ఈడీ. ఈ స్కాంకు సంబంధించి ఏపీలో తీగ లాగితే డొంక కదిలినట్లు– తెలుస్తోంది. అధికారులతో బ్రోకర్లు కుమ్మక్కై పథకం నిధులను స్వాహా చేసినట్లు– ఆరోపణలు ఉన్న క్రమంలో ఈ కేసును సీరియస్ గా తీసుకుంది ఈడీ. గొర్రెలు కొనకుండానే కొన్నట్టు– రికార్డులు తయారుచేశారని.. కోట్లు– కొట్టేశారని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాం ద్వారా వేలకోట్లు– చేతులు మారాయని ఆరోపిస్తోంది ఏసీబీ. ఈ స్కాంకు సంబంధించి పశుసంవర్ధక శాఖకు చెందిన సీనియర్ అధికారులను అరెస్ట్ చేయగా.. అప్పటి మంత్రి తలసాని శ్రీనివాస్ ఓఎస్డీపై కూడా కేసు నమోదయ్యింది. గొర్రెల పంపిణీ స్కీం లబ్ధిదారులు అసలు గొర్రెల వ్యాపారంతో సంబంధం లేనివారు ఉన్నట్లు– ఈడీ అధికారులు గుర్తించారు. అసలు గొర్రెల కొనుగోలు లేదా విక్రయం జరగలేదని.. కానీ వెయ్యి కోట్ల రూపాయలు మాయం చేసినట్లు– పేర్కొన్నారు. నకిలీ విక్రేతలు, ఫేక్ బిల్లులను మళ్లీ మళ్లీ పేర్కొంటూ డబ్బులు దోచుకున్నట్టు– ఆధారాలు గుర్తించారు. ఈడీ సోదాల్లో ప్రభుత్వ అధికారులకు, ఇతరులకు కిక్బ్యాక్ లకు సంబంధించిన డాక్యుమెంట్లు–, నకిలీ చెక్ బుక్లు, పాస్బుక్లు స్వాధీనం చేసుకున్నారు.

# యూరియా కృత్రిమ కొరతకు కాంగ్రెస్ కారణం

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రం.. తెలంగాణ వాటా యూరియా ఎప్పుడో ఇచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా అమీర్ పేట్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి అంశంలోనూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. గ్రూప్–1 అంశంలో న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రామచందర్ తెలియజేశారు. గ్రూప్–1 అంశంలో టిజిపిఎస్సి తప్పుల మీద తప్పులు చేసిందని ఎద్దేవా చేశారు. స్థానిక ఎన్నికల్లో 42 శాతం కంటే ఎక్కువ సీట్లు– బిసిలకు ఇస్తామని, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రాష్ట్ర కమిటీలో బిసిలకు చోటు– దక్కలేదని విమర్శించారు. అధికార ప్రతినిధుల్లో వరంగల్ కు అవకాశం కల్పిస్తామని రామచందర్ రావు హామీ ఇచ్చారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్తో ఇండియా కూటమిలో ఐక్యత లేదని స్పష్టమైందని రామచందర్రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రొఫెసర్లకు జీతాలు రావడం లేదు. యూనివర్సిటీ హాస్టళ్లు అధ్వానంగా తయారయ్యాయి. కాంట్రాక్ట్ పద్ధతిలో యూనివర్సిటీ–లను నడుపుతూ భావితరాలను అంధకారంలోకి నెట్టివేస్తున్నారు. ఉస్మానియా యూనివర్సిటీకి వెళ్లి రూ.వెయ్యికోట్లు– ఇస్తానని సీఎం రేవంత్ గొప్పలు చెప్పారు. దావోస్కు వెళ్లి ఎన్ని కోట్ల పెట్టుబడులు తెచ్చారు? దారి ఖర్చులు కూడా వచ్చినట్లు– లేదు. రాష్ట్రంలో పరిపాలనకు పక్షవాతం వచ్చింది. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తారు తప్ప.. అమలు చేయరు. యువత గురించి ప్రభుత్వం ఆలోచించాలని రామచందర్రావు కోరారు.

# కేటీఆర్కు ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్కు అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించింది. పర్యావరణ పరిరక్షణకు కేటీఆర్ కృషి చేశారంటూ, ఆయనను 'గ్రీన్ లీడర్షిప్ అవార్డు 2025'కు ఎంపిక చేశారు. ఈ అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం అమెరికాలోని న్యూయార్క్ నగరంలో ఘనంగా జరగనుంది. ఈ నెల సెప్టెంబర్ 24వ తేదీన అక్కడ నిర్వహించనున్న 9వ 'ఎన్వైసీ గ్రీన్ స్కూల్ కాన్ఫరెన్స్' వేదికగా కేటీఆర్కు ఈ పురస్కారాన్ని అందజేయనున్నారు. పర్యావరణ పరిరక్షణ, హరిత విధానాల అమలులో కేటీఆర్ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు చొరవ చూపారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పురస్కారం కేటీఆర్కు వ్యక్తిగతంగానే కాకుండా, తెలంగాణలో పర్యావరణ పరిరక్షణకు జరిగిన ప్రయత్నాలకు లభించిన అంతర్జాతీయ గుర్తింపుగా పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఐసిస్ ఉగ్రకుట్ర భగ్నం..

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ, ఢిల్లీ, మధ్యప్రదేశ్, ఝార?ండ్ రాష్ట్రాల్లో ఏకకాలంలో నిర్వహించిన సంయుక్త ఆపరేషన్లో ఈ స్లీపర్ సెల్ గుట్టు రట్టయింది. ఈ ముఠా పాకిస్థాన్ లోని తమ హ్యాండ్లర్ల నుంచి ఆదేశాలు అందుకుంటున్నట్లు అధికారులు గుర్తించారు. అధికార వర్గాలు వెల్లడించిన వివరాల ప్రకారం, ఈ ఉగ్రవాద ముఠా 'ఖిలాఫత్' నమూనాను అనుసరిస్తోంది. ఒక ప్రాంతాన్ని ఆక్రమించుకుని, అక్కడి నుంచి జిహాద్ కార్యకలాపాలు సాగించడమే ఈ మోడల్ ఉద్దేశం. యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడం, బాంబులు తయారుచేయడం, ఆయుధాలు సమకూర్చుకోవడం వంటి పనులను ఈ ముఠా సభ్యులు చూసుకుంటున్నారని తెలిసింది. అరెస్టయిన వారిలో ఇద్దరిని ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్లో అదుపులోకి తీసుకున్నారు. ముంబైకి చెందిన అఫ్తాబ్, అబు సుఫియాన్గా వీరిని గుర్తించారు. మధ్యప్రదేశ్లోని రాజ్గఢ్లో కమ్రాన్ ఖురేషిని, తెలంగాణలో హుజైఫ్ యెమెన్ను అరెస్ట్ చేశారు. ఈ ముఠా నాయకుడిగా భావిస్తున్న అషార్ డానిష్ను ఝార?ండ్లోని రాంచీలో పట్టుకున్నారు. ఇంగ్లీష్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన డానిష్... 'గజ్వా' అనే కోడ్ పేరుతో కార్యకలాపాలు సాగిస్తున్నాడు. ఈ ఏడాది జనవరిలో రాంచీకి వచ్చిన అతను, ఒక లాడ్జిలో విద్యార్థి ముసుగులో తలదాచుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. అనుమానితుల నుంచి భారీ ఎత్తున రసాయనాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్, నైట్రిక్ యాసిడ్, సల్ఫర్ పౌడర్ వంటి ప్రమాదకర రసాయనాలతో పాటు ఒక పిస్టల్, ల్యాప్టాప్, మొబైల్ ఫోన్, బేరింగులు, డిజిటల్ పరికరాలు వారి వద్ద లభించాయి. డానిష్కు రసాయన ఆయుధాల తయారీలో ప్రత్యేక నైపుణ్యం ఉందని, వీరంతా ఏదో ఒక భారీ దాడికి ప్రణాళిక రచించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా పాకిస్థాన్ లోని హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

# గ్రూప్-1పై సవాల్ చేయనున్న టిజి పిఎస్సి

హైదరాబాద్ **సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** గ్రూప్–1 పరీక్షపై తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. గ్రూప్–1 మెయిన్స్ ఫలితాలను రద్దు చేస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. అయితే హైకోర్టు తీర్పుపై అప్పీల్కు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సింగిల్ బెంచ్ తీర్పును డివిజన్ బెంచ్లో సవాల్ చేయనున్నట్లు– తెలుస్తోంది. వారం రోజుల్లో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు– సమాచారం. రీవాల్యుయేషన్ చేస్తే టెక్నికల్ సమస్యలు వస్తాయని అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో సింగిల్ బెంచ్ తీర్పు కాపీపై లీగల్ టీ–మ్ గ్రౌండ్స్ ప్రిపేర్ చేస్తోంది. గ్రూప్–1 నియామకాల్లో లోపాలు లేవని ÷ుఏ÷ూఈ వాదించడానికి సిద్ధం అయ్యింది.

# సోనియాకి ఢిల్లీ కోర్టులో ఊరట

(మొదటి పేజీ తరువాయి)

1983లో సోనియాకు భారత పౌరసత్వం వచ్చింది. 1980 నాటి ఓటర్ జాబితా అంటూ గత నెల భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. గాంధీ కుటుంబ సభ్యులైన ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సంజయ్ గాంధీ, మేనకా గాంధీతో పాటు– సోనియా పేరును చేర్చారని పేర్కొన్నారు. అప్పటికీ ఆమె ఇంకా ఇటలీ పౌరసత్వం కలిగి ఉన్నారని రాసుకొచ్చారు. అయితే దానిపై విమర్శలు రావడంతో 1982లో ఓటర్ జాబితా నుంచి ఆమె పేరు తొలగించారని, 1983లో మళ్లీ కనిపించిందని వెల్లడించారు. అప్పుడు కూడా పౌరసత్వం రావడానికన్నా ముందే మళ్లీ జాబితాలోకి పేరు వచ్చి చేరిందని విమర్శించారు. రాజీవ్ను వివాహమాడిన తర్వాత పౌరసత్వం రావడానికి 15 ఏళ్లు ఎందుకు పట్టిందని ఇక్కడ ప్రశ్నించడం లేదు. ముందే ఓటర్ జాబితాలో ఆమె పేరు కనిపించడం ఎన్నికల పక్రియ దుర్వినియోగం కాకపోతే ఇంకేంటని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే దాఖలైన పిటిషన్ను కోర్టు తోసిపుచ్చింది. ఈ పిటిషన్దారు వికాస్ త్రిపాఠి తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది పవన్ నారంగ్ బుధవారం ఈ పిటిషన్పై వాదన వినిపించారు.

ముందుగా పౌరసత్వ పరిమితిని పూర్తి చేయాలని, తర్వాత వారు ఆ ప్రాంత నివాసి అవుతారని

అనుక్షణం ప్రజల పక్షం
RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక..
శుక్రవారం 12 సెప్టెంబర్ 2025

# పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తా

- గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్న ఎమ్మెల్యే..

- భూపాలపల్లి, గణపురం మండలాలల్లో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

- నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయి.. - గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే..





**భూపాలపల్లి/ సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):**
గ్రామీణ ప్రాంత ప్రజలకు రాకపోకలు సులభతరం చేయడం, వ్యవసాయ ఉత్పత్తులకు రవాణా సౌకర్యం కల్పించడం, విద్యార్థులు, కార్మికులు, రోగులు సులభంగా ప్రయాణించేలా చేయడం లక్ష్యంగా భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని పల్లెల్లో అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. గురువారం భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి మండలంతో పాటు గణపురం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. వివిధ అభివృద్ధి పనులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మొత్తం రూ.390 లక్షల వ్యయంతో వివిధ గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో కమలాపూర్ నుండి పెద్దాపూర్ వరకు రూ.20 లక్షలు, ఎస్ యం కొత్తపల్లి నుండి దొమ్మటిపల్లి చెరువు వరకు రూ.100 లక్షలు, గొర్లవీడు గ్రామంలో జడ్పీ రోడ్డు నుండి మల్లయ్యపల్లి వరకు రూ.20 లక్షలు, ట్రాన్స్ఫార్మర్ నుండి మొరంచవాగు వరకు రూ.20 లక్షలు.
గణపురం మండలం రంగారావుపల్లి నుండి దశరథం తండా వరకు రూ. 20 లక్షలు, వీర్లపల్లి(బంగ్లాపల్లి) నుండి చక్రవర్తిపల్లి వరకు రూ.20 లక్షలు, బంగ్లాపల్లి ఎస్సీ కాలనీ నుండి మామిడి తోట వరకు రూ.20 లక్షలు, సీతారాంపూర్ నుండి కొండాపూర్ వరకు రూ.20 లక్షలు, అప్పయ్యపల్లి తూపురం నుండి కొండంపల్లి వరకు రూ.20 లక్షలు, గణపురం చీరలపల్లి చింతల నుండి లబ్బదండ వాగు వరకు రూ.130 లక్షలతో వ్యవసాయ పొలాలకు వెళ్లే అంతర్గత రోడ్ల నిర్మాణపనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ రహదారులు బాగుంటేనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, అందుకోసం ప్రభుత్వ నిధులతో పాటు ఇతర పథకాల ద్వారా కూడా రహదారి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం అందే వరకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి అన్నది పట్టణాలకు మాత్రమే పరిమితం కాకుండా, పల్లెల్లో కూడా సమానంగా ఉండాలి అని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**గొర్లవీడు గ్రామంలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జీఎస్సార్.**

నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామంలో గ్రామ దాతల సహకారంతో సుమారు రూ.2 లక్షల 50 వేల వ్యయంతో 20 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకున్నారు. కాగా, సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడైతే శాంతిభద్రతలు పటిష్టంగా ఉంటాయో, అక్కడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల రక్షణ, భద్రత గురించి పోలీసులు ఎల్లవేళలా పనిచేస్తున్నట్లు తెలిపారు. దొంగతనాలు, నేరాలు, రోడ్డు ప్రమాదాలు, నిందితులను తొందరగా పట్టుకునేందుకు సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయన్నారు. గొర్లవీడు గ్రామస్తులు దాతల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచి విషయమన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల ప్రజలు కూడా ముందుకువచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజల్లో అవగాహన కల్పించి ముఖ్య పాత్ర పోషించిన భూపాలపల్లి పోలీసులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు ఉన్నారు.

## వసతి గృహాలలో పేరెంట్స్ కమిటి మీటింగ్స్

**జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి**



**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):**
షెడ్యూల్ కులముల కమీషనర్ గారి ఆదేశానుసారం ఈ నెల 13వ తారీఖున మహబూబాబాద్ జిల్లా లోని అన్ని వసతి గృహాలలో పేరెంట్స్ కమిటి మీటింగ్స్ జరపాలని నిర్ణయించినారని జిల్లా షెడ్యుల్ కులముల అభివృద్ధి శాఖ అధికారి ఎం. నరసింహస్వామి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు , జిల్లా ఆఫీస్ నుండి అధికారులు హజరై తల్లిదండ్రులు వెలిబుచ్చే అభిప్రాయాలపై అందులోని మంచి చెడులపై మన జిల్లాలోని వసతి గృహాలలో ఏ రకమైనటువంటి చర్యలు తీసుకోవాలో ఆలాగే మనం చేపడుతున్న కార్యక్రమాలను వివరించడం వలన, కూడా వసతి గృహ నిర్వహణ పట్ల తల్లిదండ్రుల యొక్క అలోచనలో కూడా ఒక రకమైనటువంటి స్పష్టత వస్తుందని ,ఈ కార్యక్రమానికి పాఠశాలల ప్రధానోపాధ్యాయులను , మెడికల్ ,హెల్త్ డిపార్టుమెంటు సిబ్బందిని అతిదులుగా ఆహ్వానించాలని వసతి గృహ అధికారులకు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న రెవెన్యూ సిబ్బందికి తాహశీల్దార్ సన్మానం



**బయ్యారం/సెప్టెంబర్ 11(జర్నలిస్టు వార్త):**మండల తాహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్న రికార్డ్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న నరేందర్,టీ.వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ పని చేస్తున్న రాము, వై.వెంకన్నలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ పరిపాలన అధికారుల విధులు నిర్వహించేందుకు బదిలీ, ప్రమోషన్లపై ఈనెల 9న వెళ్లినట్లు వారు తెలిపారు.తుర్క.వెంకన్న మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని కౌసల్య దేవి పల్లి,నరేందర్ గూడూరు మండలం బొద్దుగొండ గ్రామానికి,రాము,గోవిందా పురం,వై.వెంకన్న దామరవంచ వీరంతా గ్రామ పరిపాలన అధికారూలుగా వెళ్లినట్లు వారు తెలిపారు.గురువారం బదిలీపై వెళ్లిన రెవెన్యూ సిబ్బందికి మండల తాహశీల్దార్ నాగరాజు వారికి సన్మానం చేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు సందీప్, ఉపేందర్,సీనియర్ అసిస్టెంట్ వెంకన్న, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, చిరంజీవి,ముత్తయ్య,శ్రీ వాస్తవ,భూ మాత ఆపరేటర్ జ్యోతి,స్వరూప, సర్వేయర్ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు వెంటనే మినీ డైరీ యూనిట్ ను మంజూరు చెయ్యాలి

**బిర్రు మహేందర్ మాదిగ**



**వరంగల్ బ్యూరో/సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):**లబ్ధిదారులకు వెంటనే మినీ డైరీ యూనిట్ ను మంజూరు చెయ్యాలనివరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ అన్నారు. గురువారంగీసుగొండ, సంగేమ్, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలోని యస్ సి కార్పొరేషన్ ద్వారా అమలు పరుచబడే మినీ డైరీ ప్రాజెక్టు లో మండల కమిటీ ద్వారా ఎంపిక కాబడిన లబ్ధిదారులకు వెంటనే మినీ డైరీ యూనిట్ ను మంజూరు చేసి గేదెలు ఇప్పియగలరని వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ కమిటీ సభ్యులు బిర్రు మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్, వరంగల్ కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బిర్రు సురేందర్ దౌడు కర్ణాకర్ దౌడు కవిత బిర్రు భాస్కర్ బిరు అశోక్ తదితర పాల్గొన్నారు

## ఒకనెల బిల్లు బకాయిఉన్నా బిల్లులు వసూళు చేయండి

**... టిజిఎన్పిడిసిఎల్ డిఈ వై రాంబాబు**



**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):**
ఒక నెల విద్యుత్ బకాయి ఉన్నా వసూలు చేయాలని టిజిఎన్పిడిసిఎల్ ఘనపూర్ స్టేషన్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు అన్నారు.స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలో గురువారంసాయంత్రం ఘనపూర్ టౌన్ సెక్షన్ విద్యుత్ సిబ్బందితో డిఈ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టిజిఎన్పిడిసిఎల్ ఘనపూర్ స్టేషన్ ఆపరేషన్ డిఈ వై రాంబాబు మాట్లా డుతూ ఒక నెల విద్యుత్ బకాయి ఉన్నా వసూలు చేయాలని అన్నారు .ఒక ఘనపూర్ టౌన్ సెక్షన్ పరిధి లోనే ఇప్పటివరకూ మొత్తం 3 కోట్ల 20లక్షలు బకాయి లు రావాల్సి ఉందని, అందుకు ఈ నెల బకాయిల వసూళ్ల 81లక్షల రూపాయలు లక్ష్యం నిర్దేశించామని అన్నారు.పది రోజుల్లో 8లక్షలుమాత్రమే వసూలయ్యా యని, ఈ నెలలో నిర్దేశిత లక్ష్యం చేరాలంటే ఇంకా 73 లక్షలు విద్యుత్ బకాయిలు వసూలు చేయాల్సి ఉన్నం దున ముందు ముందు దసరా ఉత్సవాలు ఉన్నందున సిబ్బంది ఇప్పటినుండే యుద్ధప్రాతిపదికన బకాయిల వసూళ్లను మొదలు పెట్టాలన్నారు. ఒక నెల విద్యుత్ బకాయి ఉన్నా కూడా వసూలు చేయాలని చెప్పారు. సిబ్బంది ఈనెల లక్ష్యం చేరకుంటే మాత్రం ఎలాంటి ఉపేక్ష ఉండదని తగిన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ బిల్లులు బకాయిలేకుండా సకాలంలో చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు. వర్షాలు పడుతు న్నందున వినియోగ దారులు విద్యుత్ సరఫరా పట్ల భద్రతా ప్రమాణాలను పాటిస్తూ ఎక్కడ ఎలాంటి విద్యుత్ సరఫరాలో సమస్యఉన్నా సంభందిత సిబ్బం దికి సమాచారం అందించాలన్నారు. స్టేషన్ ఘనపూర్ పరిధిలో ఇప్పటికే చాలా వరకు అభివృద్ధి పనులుచేసి సరఫరాలో ఇబ్బందులు తొలగించి నిరంతరాయ సరఫరా ఇవ్వడం జరుగుతుందని,ఇంకాఎక్కడ ఎలాం టి అవసరంఉన్నా సంబంధిత సిబ్బంది ఏఈల ద్వారా తమ దృష్టికితెచ్చి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిం చుకోవాలని చెప్పారు.ఈసందర్భంగా గణేష్ నవరాత్రు లు ఎలాంటి అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసి విజయవంతంగా కార్యక్రమాలను పూర్తిచేసిన విద్యుత్ సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ ఆపరేషన్ ఘనపూర్ పాల్వాయి రణధీర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్ టౌన్ ఏఈ పగిడిముంతల శంకర్, ఏఏఓ రమేష్,సబ్ ఇంజనీర్ బొల్లు హరిత,ఫోర్మెన్ ఎడ్ల రాజేం దర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ లాకావత్ రామాచారి, లైన్ ఇన్స్పెక్టర్ ఒడ్డేపల్లి యాదగిరి, లైన్మెన్ లు వాసం శ్రీధర్, యుగేందర్,సురేందర్ రెడ్డి,సదన్,అన్వర్ పాషా, నాగరాజు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో యూరియా రైతులందరికీ సక్రమంగా చేరే విధంగా చర్యలు తీసుకోవాలి.

**జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల**



**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):**
సహకార,వ్యవసాయ శాఖ సమన్వయంతో సహకార సంఘాల ద్వారా ఎరువుల పంపిణీ చేసినట్లు,
జిల్లాలో కొన్ని మండలాలో యూరియా కొరత ఉందని కొందరు చేస్తున్న అసత్య ప్రచారాలను రైతులు నమ్మవద్దు అని,జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి విజయ నిర్మల తెలిపారు.
గురువారం జిల్లా కలెక్టరేట్ మొదటి అంతస్తు వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, లతో కలిసి జిల్లా సహకార శాఖ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో జిల్లాలో యూరియా సరఫరా (పంపిణీ) పై పత్రికా సమావేశం లో ,వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఒక్క రైతుకు యూరియా అందించడం కోసం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ, సహకార, అన్ని విభాగాలతో జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పకడ్బందీగా చర్యలు తీసుకొని ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతుందని (18) మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించి ప్రతి రెండు గంటలకు ఒకసారి పరిశీలిస్తూ నివేదికలు కోరుచూ నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ జిల్లా కలెక్టర్, ఎస్పీ స్వయంగా రైతులను కలుస్తూ, అధికారులను అప్రమత్తం చేస్తూ ఉన్నారని, ప్రస్తుతం అందిస్తున్న యూరియా వచ్చే యూరియా వివరాలను క్లస్టర్ల వారిగా రైతులకు సమాచారం అందిస్తూ ఉన్నారని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.
జిల్లాలో (44) యూరియా అమ్మకాల కేంద్రాలు , (20) రైతు వేదికల ద్వారా మొత్తం (64) కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.
మరో (10) కేంద్రాల నిర్వహణ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, అందులో ఇప్పటికే రెండు కేంద్రాలకు లైసెన్సులు మంజూరు చేయడం జరిగిందన్నారు.
ప్రతి 2500 ఎకరాలకు ఒక ఎరువుల అమ్మకాల కేంద్రాలను ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు ఉదయం ఆరు గంటలకే అమ్మకాలను కొనసాగించడం జరుగుతుందని,గతంలో ఎరువుల సరఫరా పంపిణీ సంఘం యొక్క ముఖ్య కేంద్రాలలో మాత్రమే పంపిణీ చేయబడేదనీ, అందువల్ల రైతులు అనేక ఇబ్బందికరమైన పరిస్థితి ఉండేదనీ , పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ , సేల్స్ పాయింట్ల వికేంద్రీకరణ వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని, అదనంగా ఎరువుల పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశించడం వలన (64) కేంద్రాల ద్వారా పంపిణీ చేయడం ద్వారా రైతుల సమయము వృధా కాకుండా ఉంటుందని అందుకు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.
జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 347 మెట్రిక్ టన్నుల యూరియా సహకార సంఘాల ద్వారా సరఫరా చేయడం జరిగిందన్నారు.రైతులు భవిష్యత్తులో యూరియా దొరకదనే అసత్య ప్రచారాలను నమ్మి అవసరానికి మించి గృహాలలో యూరియాను నిలువల ద్వారా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని, రైతుల అవసరానికి అనుగుణంగా యూరియా సరఫరా చేయడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని అన్నారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఎం.విజయనిర్మల మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు మూడు లక్షల 70 వేల ఎకరాలలో పంట సాగు చేయడం జరిగిందని, మొత్తం నాలుగు లక్షల 20వేల ఎకరాల పంట ఈ ఖరీఫ్ కాలంలో సాగు చేయడం జరుగుతుందన్నారు.
ఇప్పటివరకు 27. వేల 347 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ గారి నిత్య పర్యవేక్షణలో రైతులకు (44) సొసైటీలకు అనుసంధానంగా తాత్కాలికంగా విక్రయ కేంద్రాలుగా (20) రైతు వేదికలను ఏర్పాటు చేసి రైతులకు వారి వారి గ్రామాలలోనే యూరియాను అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. అందువలన రైతులు ఎక్కువ దూరం ప్రయాణం చేయకుండా సమయం వృధా చేయకుండా వారి వారి గ్రామాలకే యూరియా సరఫరా చేయడం వలన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆమె అన్నారు. జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ప్రతినిత్యం జిల్లాలోని సీనియర్ అధికారులను, ప్రత్యేక అధికారులుగా నియమించి వారితో పాటు తహశీల్దార్లు ,ఎంపీడీవోలు, సహకార శాఖ, అన్ని విభాగాల ను సమన్వయపరిచి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ,పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఆధ్వర్యంలో రైతులకు రక్షణ కల్పించడం కోసం సంబంధిత కేంద్రాల కేంద్రాల వద్ద తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.
రైతు భరోసా పోర్టల్ లో ఉన్నటువంటి వివరాల ప్రకారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.రైతులు తమ యొక్క పాస్ బుక్ ఆధార్ కార్డు, జిరాక్స్ ప్రతులను తీసుకొని కేంద్రానికి రావాల్సిందిగా కోరారు.
కావున జిల్లాలోని రైతులు ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని నిరంతరం యూరియా పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని ఆమె తెలిపారు.
కలెక్టర్ హైదరాబాదులోని ప్రధాన కార్యాలయం తో నిత్యం అందుబాటులో ఉంటూ జిల్లాకు అధిక యూరియా కోటా కోసం కృషి చేస్తూ అందుకు అనుగుణంగా పనిచేస్తున్నారని తెలిపారు

## విధులలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి /సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):**
విధులలో అలసత్వం వహిస్తున్న కాంట్రాక్ట్ డాక్టర్ల జీతాలలో కోత విధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం మహదేవ్ పూర్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆసుపత్రికి వచ్చే రోగుల హాజరు పట్టికను తనికి చేసి వైద్యులతో మాట్లాడారు. ఆసుపత్రిలోని డయాలసిస్ కేంద్రాన్ని, జనరల్ వార్డును, బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ ను తనిఖీ చేసి రోగులకు అందుతున్న సేవల గ వివరాలు అడిగి తెలుసుకున్నారు.కొంత మంది కాంట్రాక్ట్



వైద్యులు విధులకు హాజరు కాకుండా జీత భత్యాలు పొందుతున్నట్లు గుర్తించిన జిల్లా కలెక్టర్ అలాంటి వారి జీతాలలో కోతలు విధించాలని ఆసుపత్రి సూపరిన్డెంట్ ను ఆదేశించారు. బ్లెడ్ స్టోరేజ్ యూనిట్ కు భవన నిర్మాణం పూర్తి అయ్యిందని సిబ్బందిని నియమిస్తామని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు.అనంతరం బి.సి బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ వసతి గృహానికి కావలసిన ప్రహరీ గోడ నిర్మాణం, కిటికీలు, తలుపులు, మరమ్మత్తులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మండల ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్, ఎంపీడీవో రవీంద్రనాథ్, ఆసుపత్రి సూపరిన్డెంట్ విద్యావతి, ఆర్.ఎం.ఓ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ పై కేసు నమోదు

**మహబూబాబాద్ టౌన్ సిఐ గట్ల మహేందర్ రెడ్డి**




**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారి కె.వి పవన్ కుమార్ పిర్యాదు మేరకు ఈనెల10 , ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు 84926334919 గల ఫోన్ నెంబర్ తో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసి ,ఐ డి ఓ సి లోని సిబ్బందికి వాట్సప్ మెసేజ్ లు చేయడంతో , మహబూబాబాద్ టౌన్ సిఐ మహేందర్ రెడ్డి గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ పేరుతో నకిలీ వాట్సప్ ఐడి క్రియేట్ చేసిన వారిని గుర్తించి చట్టం పరంగా చర్య తీసుకుంటామని హెచ్చరించారు.

# పెట్రోల్ బంక్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన డిఆర్డిఓ



**రాయపర్తి/సెప్టెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో ఇందిరా క్రాంతి పథకం సెర్ఫ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పెట్రోల్ బంక్,మండలంలోని మొరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి స్థలాన్ని డిఆర్డిఓ రాంరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డిఆర్డిఓ రేణుక దేవి,డీపీఎం దాసు, అనిల్,ఏపీఎం రవీందర్,సీసీ లు స్వామి, యాదగిరి, సమ్మయ్య,పావని, ఎంఎస్ అధ్యక్షురాలు నీరజ, కార్యదర్శి రేష్మ,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేమిశెట్టి నాగన్న పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




**తల్లాడ/సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వైరా మాజీ వైస్ చైర్మన్ వేమిశెట్టి నాగన్న ని గురువారం తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ నాయకులు జక్కంపూడి లు మర్యాదపూర్వకంగా కలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తగు సూచనలు అందించి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషోర్, కోదూరు రాము, జక్కంపూడి రమేష్, వెంకటేశ్వర్లు గుండ్ల, నాగులుమీరా షేక్ జమాల్ తదితరులు ఉన్నారు.

# జర్నలిస్ట్ రాము కుటుంబానికి టి.ఎస్.జే.యూ నేతల పరామర్శ



**భూపాలపల్లి/సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండల జర్నలిస్ట్ సోన్నారి రాము తండ్రి సోన్నారి సమ్మయ్య ఇటీవల మృతి చెందాగా గురువారం దశ దిన ఖర్మకు తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (ఎన్ యు జె ఐ) నేతలు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్రపటానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ జే యూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ తడుక సుధాకర్,జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్,జిల్లా సంయుక్త కార్యదర్శి కడపాక రవి తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీని పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్,



**మహబూబాబాద్ భ్యూరో/ సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** గూడూరు మండలంలో యూరియా పంపిణీని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,గురువారం గూడూరు మండలంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న యూరియా పంపిణీని ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా గోడౌన్ లోని యూరియా నిల్వలను వ్యవసాయ అధికారిని అడిగి తెలుసుకున్నారు. క్యూ లైన్ లో ఉన్న రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి రైతులకు కలగవద్దని అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులు చేయాలని, పద్ధతి ప్రకారం యూరియా పంపిణీ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తెలియజేయాలని అన్నారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ నాగభావాని, వ్యవసాయ అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు ఉన్నారు.

## పిడుగుపాటుతో మరణించిన టిడిపి నాయకునికి

# నివాళులు అర్పించిన టిడిపి భృందం.

**మధిర / సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** మధిర మున్సిపాలిటీ పరిధిలో మడిపల్లి గ్రామంలో తన మిర్చి తోటలో అరక పాటు చేయిస్తున్న టిడిపి కార్యకర్త రైతు గడిపూడి వీరభద్రరావు పిడుగుపడి మృతి చెందాగా. వారి పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పార్లమెంట్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పార్టీ జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వీరభద్రరావు మరణం తెలుగు దేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని,కుటుంబసభ్యులుల ధైర్యంగా ఉండాలని కోరారు. మృతి చెందిన గుడిపూడి వీరభద్రరావు కి తెలుగు దేశం పార్టీ సభ్యత్వం ఉండుట వలన ప్రమాద భీమా తాలూకు 5లక్షల రూపాయల క్లయిమ్ కు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయానికి తగు సమాచారం అందించటం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర పట్టణ అధ్యక్షులు మల్లాది హనుమంతరావు ,యువత నాయకులు దౌపాటి అనిల్,వూట్ల నవీన్,వూట్ల చినికృషమూర్తి,పుచ్చకాయల వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ ను కలిసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్




**నర్సంపేట/సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నర్సంపేట ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తన బృందంతో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదని గురువారం కలిశారు. కళాశాలలో జరిగిన రోబోటిక్స్ సైన్స్ వర్క్ షాప్ పై రిపోర్ట్ ను అందజేస్తూ భవిష్యత్తులో విద్యార్థులకు మరింత అవకాశాలు కల్పిస్తామని, దానికి వారి నుంచి సహకారాన్ని కోరుకుంటూ కళాశాల యొక్క విశేషాలను పంచుకుంటూ కళాశాలలో పూర్తిస్థాయిలో 100శాంతం అడ్మిషన్లు జరిగాయని బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు కళాశాలలో ఉన్నారని కావున తరగతి గదుల నిర్మాణం, కంప్యూటర్లతో కూడిన ల్యాబ్ సౌకర్యం, పోటీ పరీక్షలకు అనుగుణంగా పుస్తకాలని, క్రీడా పరికరాలు లాంటి సౌకర్యాలను అందించవలసిందిగా కలెక్టర్ ని విజ్ఞప్తి చేయడం జరిగింది. కలెక్టర్ ఇలాంటి వర్క్ షాప్ లు మరిన్ని నిర్వహించాలని విద్యార్థులకు ఉపయోగపడే ఏ కార్యక్రమమైనా సహకారం ఉంటుందని తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ వర్క్ షాప్ ఆర్గనైజింగ్ కమిటీ డాక్టర్ బి. సత్యనారాయణ, డాక్టర్ కందాల సత్యనారాయణ, శ్రీమతి రుద్రాణి, డాక్టర్ వీ. పూర్ణచందర్ పాల్గొన్నారు.

# యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం




**రాయపర్తి/సెప్టెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** రైతులకు సకాలంలో యూరియా అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయిందని మాజి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ లు ఆరోపించారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మి ఓట్లేసిన రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నట్టేటముంచారని అన్నారు. బిఆర్ఎస్ హయంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడు రాలేదని అన్నారు. గత రెండు నెలలుగా రైతులు యూరియా కోసం చెప్పులు అరిగేలా ఎరువుల దుకాణాలు,సొసైటిల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులు గోస పడతారని ఆనాడే బిఆర్ఎస్ అధినేత మాజీ సిఎం కేసీఆర్ చెప్పారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. పార్టీ రైతుల పక్షపాతి ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సకాలంలో యూరియా అందించాలని కోరారు. లేని పక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బారి ఎత్తున రాస్తా రోకో ధర్నా చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు గారే నర్సయ్య,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రాము,చిన్నాల ఉప్పలయ్య,చిన్నాల రాజబాబు, బొడ్డు రంగయ్య, ఐత కుమార్,చందు సతీష్,పోగులకొండ వేణు, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, మైస వెంకటేశం, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, గౌని అఖిల్, ఉబ్బని మధు, ఐత జంపి, ఎండీ యకూబ్, రమాకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్‌ని ప్రారంబించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**టెలికాలర్ గా ప్రజల ప్రశ్నలకు సమాధానం**

**టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఫోన్ 1800 599 5991**

**కాల్ సెంటర్ ప్రారంభోత్సవం తర్వాత రాష్ట్ర హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, ప్రజలకు మధ్య జరిగిన సంభాషణ.**

**హలో నేను హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని మాట్లాడుతున్నాను.. మీరు ఎక్కడినుంచి మాట్లాడుతున్నారు..? మీ సమస్య ఏమిటి ..? చెప్పండి.**

**ఫోన్ చేసిన వ్యక్తి :- సర్ మాది వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం.. బేస్ మెంట్ వరకు మా ఇల్లు పూర్తి అయ్యింది. ఇంకా బిల్లు రాలేదు.**

**మంత్రి :- బేస్‌మెంట్ పూర్తయి ఎన్నిరోజులు అవుతుంది.. మీరు బేస్ మెంట్ పూర్తయిన ఫోటో అప్ లోడ్ చేశారా?**

**ఫోన్ చేసిన వ్యక్తి :- చేశాము సార్,**

**మంత్రి :- మీ ఆధార్ నెంబర్ చెప్పండి.. (మంత్రి స్వయంగా ఆధార్ నెంబరును కంప్యూటర్ లో ఎంట్రీ చేసి వివరాలు పరిశీలించారు. మీ బిల్లు ఇఇ వద్ద ఉంది. వచ్చే సోమవారం నాడు మీకు లక్ష రూపాయల బిల్లు మీ బ్యాంకు అక్కౌంట్ లో జమ అవుతుంది. మీ ఊరిలో ఎన్నిఇండ్లు మంజూరయ్యాయి. ఇండ్ల నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయి. ఇల్లు వచ్చినందుకు సంతోషంగా ఉన్నారా...? అని పలు వివరాలను ఫోన్ చేసిన వ్యక్తిని అడిగి తెలుసుకున్నారు.**

**ఆ తర్వాత..**

**మరో ఫోన్ కాల్ :- మాకు హైదరాబాద్ లో ఇండ్లు ఎప్పుడు ఇస్తున్నారు..మాకు వెరిఫికేషన్ కూడా అయిపోయింది.. అని ఫోన్ చేసిన వ్యక్తి అడగడంతో**

**మంత్రి :- నేను మీ హౌసింగ్ శాఖ మంత్రినే మాట్లాడుతున్నాను, ఇప్పుడే కొద్ది సేపటి క్రితం ఇందిరమ్మ ఇండ్ల కాల్ సెంటర్ ను ప్రారంభించాను. ప్రజల నుంచి వస్తున్న ఫోన్ కాల్స్‌కు నేను స్వయంగా అటెండ్ అవుతున్నాను అని చెబుతూ హైదరాబాద్ లో నివాస స్థలాల కొరత కారణంగా కొంత ఆలస్యమైంది.. త్వరలోనే మీ సమస్యకు పరిష్కారం కనుగొని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం అని హామీ ఇచ్చారు.**

**కాల్ సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**హైదరాబాద్ బ్యూరో/సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలు, సందేహాల నివృత్తి కోసం హైదరాబాద్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ను, హెల్ప్ డెస్క్ ను గురువారం నాడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కాల్ సెంటర్ ఫోన్ నెం. 1800 599 5991 ను ఆవిష్కరించిన అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఈ కాల్ సెంటర్ ప్రతి రోజూ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 9 గంటలవరకు పనిచేస్తుందని ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరించడంతోపాటు, వాటిని పరిష్కరించడంలో చొరవ చూపడానికి ఈ కాల్ సెంటర్ ను వినియోగించుకోవచ్చునన్నారు. లబ్ధిదారుల ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు ఆధారంగా వివరాలను పరిశీలించి సమస్యను పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటారని నిర్ణీత గడువులోగా బిల్లులు జమ కాకపోవడం, ఎక్కడైనా ఎవరైనా సిబ్బంది ఫోటోలను అప్ లోడ్ చేయడంలో ఆలస్యం చేయడం, ఇతర సాంకేతిక సమస్యలు, అవినీతి ఆరోపణలు తదితర అంశాలపై ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటిని సంబంధిత అధికారుల వద్దకు తీసుకెళ్లి చర్యలు తీసుకుని లబ్ధిదారులకు కూడా ఆ వివరాలను తెలియచేస్తారని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ, పూర్తి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటున్నామని, ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా మంచి ఫలితాలు సాధించామని, కృత్రిమ మేధ ( ఎఐ) ను కూడా విరివిగా వాడుతున్నామని, ఈ కాల్ సెంటర్ ద్వారా లబ్ధిదారులకు మరింత చేరువ అవుతున్నామని మంత్రిగారు పేర్కొన్నారు. అవినీతికి ఎటువంటి ఆస్కారం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం 5 లక్షల రూపాయల సబ్సిడీతో పేదలకు ఇండ్ల నిర్మాణానికి సహాయం అండిస్తుందని తెలిపారు.

# కేసముద్రంలో జరిగే ఐఎఫ్ టియు రాష్ట్రస్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం

**బయ్యారం/సెప్టెంబర్ 11( జర్నలిస్ట్ వార్త):** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో సెప్టెంబర్ 13,14 తేదీలలో అమరవీరుల నగర్ లో జరగనున్న ఐఎఫ్ టియు రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఇఫ్టూ రాష్ట్ర నాయకులు ఏపూరి వీరభద్రం పిలుపునిచ్చారు. గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సుమారు నాలుగున్నర దశాబ్దాల కార్మికోద్యమ చరిత్ర కలిగిన ఐఎఫ్ టియు చారిత్రాత్మకమైన బలమైన కార్మికోద్యమాలను నిర్మించిందని,అనేక సమరశీల పోరాటాలు నిర్వహించిందని, కార్మికవర్గ సమస్యలపై స్థానికంగానూ రాష్ట్ర స్థాయిలోనూ స్వతంత్ర పోరాటాలను చేపట్టి కార్మికులకు విజయాలను సాధించి పెట్టిన చరిత్ర ఇఫ్ట్ కు ఉందన్నారు.మరోవైపు ఐక్య కార్యాచరణ ఉద్యమాలలో చురుకైన పాత్రను పోషించి,పలురకాల రంగాల్లోకి విస్తరించిందని,ఈ క్రమంలో త్యాగాలు,బలిదానాలను చేస్తూ రాజీలేని పోరాటాలు నిర్వహించిందని వారు



పేర్కొన్నారు.90వ దశకంలో ప్రారంభమైన సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఆర్థిక విధానాలు ముందుకు వచ్చాయని,ఈ నేపథ్యంలో నూతన పారిశ్రామిక విధానం రూపొందించారని,ఫలితంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలలో మౌలిక మార్పులకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పూనుకున్నదని,కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న 44 రకాల కార్మిక చట్టాలలో 29 రకాల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ అమల్లోకి తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని వారు విమర్శించారు.భారత రాజ్యాంగం ఆధారంగా వచ్చిన చట్టాలను ఉన్నత న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పులను తుంగలో తొక్కి కనీస వేతనాలను సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాల్సిన ప్రభుత్వాలే, వాటిని అమలు చేయకుండా, కార్పొరేట్ కంపెనీల యాజమాన్లకు అనుకూలంగా వ్యవహరిస్తుందని వారు దుయ్యబట్టారు.అసమాన త్యాగాలతో సాధించుకున్న 8 గంటల పని దినం రద్దుకు కేంద్ర ప్రభుత్వం పూనుకొని కార్మికులకు తీరని ద్రోహం చేసిందని వారు విమర్శించారు.కార్మిక వర్గంలో సుమారు 43 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులకు ఎలాంటి చట్టాలు వర్తించక వెట్టిచాకిరి చేస్తున్నారని,బీడీ,ఆటో అండ్ మోటార్,హమాలీలు,పంచాయతీ,మున్సిపల్,భవన నిర్మాణ,స్కీం వర్కర్ల పరిస్థితులు మరింత అధ్వానంగా ఉన్నాయని, స్కీం వర్కర్లను కార్మికులుగా ఉద్యోగులుగా గుర్తించనీ దయనీయ స్థితి కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ శిక్షణా తరగతులలో కార్మికులు ఎదుర్కొంటున్న తక్షణ, దీర్ఘకాలిక సమస్యలపై మరిన్ని సమరశీల పోరాటాలకు సన్నద్ధం చేయటం కోసం తగిన ఉద్యమ కార్యాచరణను రూపొందించుకోవడం జరుగుతుందని వారు అన్నారు.ఈ సమావేశంలో ఏనుగుల మురళి,కొదుమూరి నాగేశ్వరరావు,ఊకే శేషు,యాకూబ్ పాషా,నేతకాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివ లింగ నవగ్రహ ప్రతిష్టాపనకు ముందుకు వస్తున్న దాతలు

**గణపురం/సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటి శ్రీ పట్టాభి సీతారామ చంద్ర స్వామి దేవాలయంలో గురువారం ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు పూజ అనంతరం కార్తీక మాసంలో జరగనున్న గణపతి శివలింగ నవగ్రహ ప్రతిష్టాపన కొరకు గణపురం మండల కేంద్రానికి చెందిన అసిస్టెంట్ లైన్మెన్ కోరే శోభారాణి శంకర్ దంపతులు మకర తోరణం కొరకు 12116 రూ ఆలయ కమిటీ చైర్మన్ అయిన తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ గారికి నగదుగా అందజేయడం జరిగింది ఇందులో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలా శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి బూరా రాజగోపాల్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్, మాదాస అర్జున్ గౌడ్, ఉయ్యాల బిక్షపతి గౌడ్ దయ్యాల భద్రయ్య పాండవుల భద్రయ్య సభ్యులు తదితర భక్తులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**రాయపర్తి/సెప్టెంబర్ 11(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు డికొండ జగన్నాధం ఇటీవల అనారోగ్యంతో మరణించగా గురువారం బాధిత కుటుంబాన్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు పరామర్శించి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో గజవెల్లి ప్రసాద్, మాజీ ఎంపీపీ నాగపూరి రాంబాబు,కృష్ణ మూర్తి అయ్యగారు, సంకినేని ఎల్లస్వామి, దోకుడు దేవేందర్,పాము మనోహర్, సదా శ్రీనివాస్, పోలేపక బిక్షపతి, నాగేంద్ర, డికొండ దేవేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో అటవీ అమరవీరుల దినోత్సవం...

## అటవీ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలి.. ఎంఎల్ఏ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి/సెప్టెంబర్11(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పట్టణం లో అటవీ అమరవీరుల దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మరియు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ మరియు ఏసీపీ రఘు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ- ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అటవీ అమరవీరుల దినోత్సవం సందర్భంగా అమరులు అయిన అటవీ శాఖ ఉద్యోగులకు అటవీ అమరవీరుల స్తూపం వద్ద ఎంఎల్ఏ రాగమయి, మట్టా దయానంద్. నివాళులు అర్పించారు. అడవి గొప్ప తనం, అటవీ శాఖ అధికారులు బాధ్యత యూత ఉద్యోగం, మొక్కలు పెంపకం, గిరిజనలుతో అటవీ శాఖ అధికారులు అనుసరించాలిసిన



పద్ధతులు, అటవీ ని దోచుకొనే వారి పై కఠిన చర్యలు గురించి ఈ కార్యక్రమం లో అటవీ అధికారులకు తెలియజేసిన ఎంఎల్ఏరాగమయి దయానంద్. అటవీ అమరవీరుల కు మౌనం పాటించిన అనంతరం అటవీ అధికారులకు అటవీ శాఖ ఆధ్వర్యంలో రైన్ కోట్, టార్చ్ లైట్, వాటర్ బాటిల్ అందించారు. ఈ కార్యక్రమం లో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, ఏసీపీ రఘు,సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎఫ్డీఓ మంజుల, ఎఫ్ ఆర్ఓ స్నేహలత, ఎఫ్ఆర్ఓ ఉమా, డీ ఆర్ ఓ పిచ్చేశ్వరరావు, డీఆర్ఓ రామ్ సింగ్, డీ ఆర్ఓ శ్రీను, ఎఫ్ఎస్ఓ నాగరాజు, ఎఫ్ఎస్ ఓ అరుణ్, ఎఫ్ఎస్ఓ నరసింహ రావు, బీట్ ఆఫీసర్స్, బీట్ క్యాంప్ ఆఫీసర్స్, ప్రైవేట్ వాచ్ మెన్ మరియు సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,మాజీ కౌన్సిలర్స్ నాగుల్ మీరా, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు,కమల్ పాషా, చల్లగుళ్ల కృష్ణయ్య, పింగిలి సామెలు, గఫార్, భాస్కర్,, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలి...

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం బ్యూరో/సెప్టెంబర్ 11 (జర్నలిస్ట్ వార్త):** ప్రకృతి ఇచ్చిన ఎనలేని అటవీ సంపదను ప్రతి ఒక్కరూ భాధ్యతగా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అడవుల సంరక్షణ అటవీ అమర వీరులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయం నందు అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అటవీ సిబ్బంది త్యాగాలను స్మరించుకుంటూ గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి పాల్గొన్నారు. అటవీ అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు.అమరవీరుల సంస్మరణార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, అటవీ%-% వన్యప్రాణి రక్షణ ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2022లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా ఉన్న సమయంలో శ్రీనివాస్ రావు అనే అటవీ అధికారి అకాల మరణం చెందారని, వారి మరణం తనను చాలా కలిచి వేసిందని అన్నారు. కొత్తగూడెం జిల్లాలో వివిధ హోదాలలో పనిచేసే సమయంలో అటవీ పరిరక్షణ మీద అనేక సమస్యలు పరిశీలించానని అన్నారు.

అడవుల సంరక్షణకు నిర్విరామంగా కృషి చేస్తున్న





అటవీశాఖ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అటవీ శాఖ సిబ్బందిని కలెక్టర్ సైలెంట్ హీరోస్ గా అభివర్ణించారు. అటవీ పరిరక్షణ కోసం వీరోచితంగా రాత్రి, పగలు అటవీశాఖ సిబ్బంది పనిచేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

అడవులు నరుక్కుంటూ పోతే మన మనుగడ కష్టం అవుతుందని, మానవ జీవన విధానంలో చెట్లు చాలా కీలకమని అన్నారు. ఖమ్మం జిల్లా అడవులకు, వన్య ప్రాణులకు నిలయంగా ఉందని, జిల్లాలోని వన సంపద కాపాడే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

పర్యావరణాన్ని కాపాడుతూ ఎకో టూరిజం అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో అనేక చోట్ల డిజిటల్ డిటాక్స్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మన జిల్లా అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి రెండు నెలలకు ఒకసారి ఫారెస్ట్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం నిర్వహించి అటవీ శాఖకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన అటవీ సిబ్బందికి జోహార్లు అర్పిస్తూ అటవీ అమరవీరుల స్ఫూర్తితో అడవుల సంరక్షణకు అధికారులంతా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ మాట్లాడుతూ అటవీ అమరవీరుల త్యాగం మనందరికీ స్ఫూర్తి అని వారి ఆదర్శాన్ని అనుసరించి మనం ప్రకృతి%-%వన్యప్రాణులను కాపాడుకోవాలని అన్నారు.

అటవీ సంరక్షణ ఒక బాధ్యత మాత్రమే కాదు, ప్రతి పౌరుడి కర్తవ్యమని తెలిపారు.

అనంతరం అటవీ సిబ్బందికి సంరక్షణ పరికరాలు, రెయిన్ కోర్టులు, స్టిక్ గార్డ్స్ లను కలెక్టర్ పంపిణీచేశారు. జిల్లా మ్యానటరింగ్, అటవీ రక్షణలో వినియోగించే కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సందర్శించారు. సీసీ కెమెరా పనితీరు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, అటవీ అమరవీరుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు గ్రామగ్రామాన జరుపాలి..

### సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొరబోయిన కుమార స్వామి




**నర్సంపేట/సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు గ్రామగ్రామాన జరుపాలని సిపిఎం మండల కార్యదర్శి కామ్రేడ్ కొరబోయిన కుమార స్వామి అన్నారు. నర్సంపేట మండల కమిటి సమావేశం పార్టీ కార్యాలయంలో మండల నాయకులు కామ్రేడ్ కత్తి కట్టయ్య అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కొరబోయిన కుమార స్వామి మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం ఎర్రజెండా నాయకత్వంలో నాటి నైజాం సర్కారును వారి తాబేదారులైన గ్రామాలలోని దొరలు, భూస్వాములు, దేశ్ముకులను, రజాకార్లను తరిమికొట్టి తెలంగాన ప్రాంతంలో 10వేల గ్రామాల్లో 10లక్షల ఎకరాల భూమి పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టుల నాయకత్వంలో జరిగిన సాయుధ రైతాంగ పోరాట గొప్పదనమని ఆ పోరాటాన్ని ఈ మధ్యకాలంలో ఆ పోరాటం తో సంబంధం లేని బిజెపి, ఆ పోరాటం హిందూ ముస్లిం ల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించే విధంగా చరిత్రనూ వక్రీకరీస్తు ఆ పోరాటాన్ని తక్కువచేసి,మాట్లాడుతున్న దని ప్రభుత్వము నైజాం అయినప్పటికీ గ్రామాల్లో ప్రజలను పీడించింది దొరలు దేశ్ముకులు హిందువులే అనిఅన్నారు.ఆ పోరాటంలో కుల మతాలకతీతంగా పేద ప్రజలు ఎర్రజెండా నాయకత్వంలో పోరాడారని అన్నారు. చరిత్రనూ వక్రికరిస్తున్న బీజేపీ మతోన్మదన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు ఈ సమావేశం లో పార్టీ మండల కమిటి సభ్యులు అన్వర్, పెండ్యాల సారయ్య, రాజులపటి సురయ్య, జినుకల చంద్ర మౌళి, వనచారి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# పిడుగుపాటుకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### ... పర్యవేక్షించిన విద్యుత్ డిఈ రాంబాబు ...

### వర్షంలో సైతం పనులు చేసి విద్యుత్ సరఫరా అందించిన సిబ్బంది

**స్టేషన్ ఘన్పూర్/సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):** స్టేషన్ ఘనపూర్ మండలంలో గురువారం రాత్రి కురిసి న వర్షానికి,పిడుగు పాటుతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. 132/33కెవి ఘనపూర్ విద్యుత్ ఉప కేంద్రం నుండి సరఫరా అయ్యే 33కెవి మల్కాపూర్ విద్యుత్ లైన్లోని స్తంభంపై పిడుగు పడి లైన్ ఇన్సులేటర్ తునాతునకలై మల్కాపూర్ విద్యుత్ ఉప కేంద్రం పరిధిలోనిగ్రామాల్లో అంధకారం ఏర్పడడం తో డిఈ వై రాంబాబు వెంటనే స్పందించి లైన్లలో పర్య వేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఘనపూర్ మున్సిపల్ పరిధిలో కూడా అంతరాయం ఏర్పడింది. టౌన్ లైన్ బ్రేక్డౌన్ కావడంతో విద్యుత్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు నిర్వహించి వర్షంలో సైతం సరఫరాను పునరుద్ధరించేందుకు ఇబ్బందిపడి మరీ సరఫరాను ఇచ్చారు. ఈ సందర్భంగా డిఈ రాంబాబు మాట్లాడుతూ వాతావరణ కేంద్రం సూచనలతో భారీ వర్షాలు ఉన్నందున విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సంబంధిత ఏఈలు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంటూ



ఎప్పటికప్పుడు లైన్లు పర్యవే క్షిస్తూ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నా రు. ఈ కార్యక్రమంలో ఏడిఈ పి రణధీర్ రెడ్డి, స్టేషన్ ఘనపూర్,రాజవరం ఏఈలు పి శంకర్, జి.లక్ష్మీ నారా యణతో పాటు లైన్ ఇన్స్పెక్టర్ యాదగిరి, లైన్ మెన్ లు చంద్ర శేఖర్, వాసం శ్రీధర్,గణేష్, కృష్ణం రాజు, రాజిరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# బిసి రిజర్వేషన్ బిల్లుపై అసత్య వార్తలు

### బిల్లు ఇంకా గవర్నర్ వద్దే పెండింగ్ -వివరణ ఇచ్చిన రాజ్‌భవన్ అధికారులు

**హైదరాబాద్/సెప్టెంబర్11 (జర్నలిస్ట్ వార్త):** తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లుపై సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన వార్త అవాస్తవమని రాజ్‌భవన్ అధికారులు స్పష్టం చేశారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ల బిల్లు ఇంకా పెండింగ్‌లోనే ఉందని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. పలు గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో.. విలీనం చేస్తూ.. జారీ చేసిన మెమోతో ఈ గందరగోళం నెలకొందని వివరించారు. అయితే.. గత కొన్ని గంటలుగా.. తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లకు లైన్ క్లియర్ అయ్యిందని.. సోషల్ మీడియాలో, ప్రముఖ టీవీ ఛానల్స్‌లో ప్రచారం అయ్యింది. పంచాయతీరాజ్, మున్సిపల్ చట్ట సవరణకు గవర్నర్ ఆమోదం తెలిపినట్లు-, 50 శాతం రిజర్వేషన్ల క్యాప్ ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకుంటు-న్నట్లు- వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ మేరకు స్పందించిన రాజ్‌భవన్ అధికారులు ఇదంతా అవాస్తవమని తేల్చి చెప్పారు.